సర్వం శివమయం..

శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు.. పరమశివునికి అభిషేకాలు, అర్చనలు.. వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

సికింద్రాబాద్‌లో..

రెజిమెంటల్‌బజార్‌లోని బాల వీరాంజనేయ స్వామి ఆలయంలో..

బన్సీలాల్ పేట్ డివిజన్ , నీలం బాలయ్య దొడ్డిలో సిద్ధి లింగేశ్వర ఆలయంలో..

బన్సీలాల్‌పేట డివిజన్, హమాలీబస్తీలోని శివాలయంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా స్వామివారికి అభిషేకం చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 26 : మహా శివ రాత్రి పర్వదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి . పరమశివునికి అభిషేకాలు, అర్చనలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగా యి. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో పరవ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● రాంనగర్ రామాలయం, ముషీరాబాద్ శివాలయం, బోలక్‌పూర్ భవానీ శంకర్ దేవాలయం, చిక్కడపల్లి గణపతి దేవాలయం, వీరాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. రాంనగర్ రామాలయంలో సాయంత్రం శివ పార్వతుల కల్యాణ మహోత్సవం పండుగ జరిగింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఠా జైసింహ, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

● చిక్కడపల్లి : నగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే మురాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు. దేవాలయం చైర్మన్ మారి శెట్టి నరసింగరావు, కార్యనిర్వాహణాధికారి లక్ష్మారెడ్డిలు కార్యక్రమాలను పర్యవేక్షించారు. గాంధీనగర్‌లోని శ్రీ లలితాపరమేశ్వరి దేవాలయంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ పూజలు నిర్వహిం చారు . నగరంలో ప్రసిద్ధి గాంచిన శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ జానకిసుధాకర్ ,కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథంలు పూజల్లో పాల్గొన్నారు.

● బేగంపేట్, అమీర్‌పేట, బన్సీలాల్ పేట్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. బన్సీలాల్‌పేట డివిజన్, హమాలీ బస్తీలో గల శివాలయంలో ఎమ్మెల్యే తలసాని పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఈ పూజల్లో పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్‌న్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, ఆకుల హరి కృష్ణ, శ్రీహరి, హమాలీబస్తీ వాసులు గురు, రవి తదితరులు పాల్గొన్నారు. అమీర్ పేట డివిజన్, గురుమూర్తి నగర్‌లోని శ్రీ వినాయక దేవాలయం ఆవరణలో గల శివాలయంలో, కుర్మ బస్తీలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేవెంట ఈఓలు నరేందర్ రెడ్డి, జయం తి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోశ్, మణికుమార్, ప్రవీణ్‌రెడ్డి, గోపిలాల్‌చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, రాంనివాస్ బన్సాల్ ఉన్నారు.

● మహాశివరాత్రి సందర్భంగా ఎన్‌డీఎంఏ మాజీ వైస్ చైర్మన్ మర్రి శశిధర్ రెడ్డి బన్సీలాల్‌పేట్ డివిజన్, నీలం బాలయ్య దొడ్డిలో ఉన్న శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.

● బేగంపేట్ : రాంగోపాల్ పేట్ డివిజన్ ,నల్లగుట్ట కాచిబౌలి జనరల్ బజార్ బస్తీలోని శివాలయాల్లో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే బేగంపేట్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.

● మారేడ్‌పల్లి : రెజిమెంటల్‌బజార్‌లోని బాల వీరాంజనేయ స్వామి ఆలయంలో మహా రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. జీహెచ్ ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు నర్సింహా ముదిరాజ్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

● బొల్లారం : కంటోన్మెంట్‌లో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిన్పల్లిలోని బోలా శంకర్ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు టింకు గౌడ్ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు

● సికింద్రాబాద్ : మహా శివరాత్రి వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక పరిధిలోని అడ్డగుట్ట, మెట్టుగూడ, సీతాఫల్ మండి, తార్నాక, బౌద్ధ నగర్, తదితర డివిజన్‌లలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో, సితాఫల్ మండి సీతారాం నగర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో, బౌద్ధ నగర్ రామాలయంలో జరిగిన పూజల్లో బేతాళ నరేశ్ , ఆలయ ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాశ్, చైర్మన్ భరద్వాజ్, భక్తులు పాల్గొన్నారు.

● కవాడిగూడ : కవాడిగూడ, భోలక్‌పూర్ లలోని ఆలయాలన్నీ శివనామస్మరణలతో మార్మోగాయి. భోలక్‌పూర్‌లోని చారిత్రక దేవునితోట భవానీ శంకర దేవాలయం, ముషీరాబాద్ చౌరస్తా సమీపంలోని గౌరీ శంకరాలయం, లోయర్ ట్యాంక్ బండ్ బాలాజీ దేవాలయం, బండ మైసమ్మ నగర్ హనుమాన్ దేవాలయం, దోమలగూడ హనుమాన్ దేవాలయం, గాంధీనగర్ పరమేశ్వర రామాలయం, కవాడిగూడ శంకరాధ్య మఠం, తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పూజల్లో భవానీ శంకర దేవాలయం సిబ్బంది సురేశ్ కుమార్, గౌరీశంకర ఆలయం చైర్మన్ శ్రీధరాచార్యులు, బీఆర్ఎస్ నాయకులు శివ ముదిరాజ్, రెబ్బ రామారావు శంకర్ ముదిరాజ్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో అభిషేకంలో భక్తులు

ముషీరాబాద్ శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు

బేగంపేటలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ..



రాంగోపాల్‌పేట డివిజన్‌లోని శివాలయంలో ..

చిక్కడపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో..

అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్..

అజ్మీర దర్గాకు చాదర్ పంపుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్ ఫిబ్రవరి 26: మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపారు. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లి లోని తన కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బన్సీలాల్‌పేటలోని ముస్లిం బస్తీకి చెందిన షేక్ ముఖ్రం ఖదీర్, ఎక్రం ఖదీర్, ఇమ్రాన్ ఖదీర్‌లు ఈ నెల 28న అజ్మీర్ దర్గాలో చాదర్‌ను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, నాగభూషణం, ముస్లిం బస్తీ వాసులు ఫహీం, అబ్బాస్, జావిద్ పాల్గొన్నారు.

మసీదుల వద్ద లైట్లు ఏర్పాటు

బోయిగూడ మసీదు వద్ద అదనపు లైట్లతో బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట, ఫిబ్రవరి 26 : రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్‌లోని ఐదు ప్రధాన మసీదుల వద్ద అదనంగా 150 లైట్లు మంజూరయ్యాయని కార్పొరేటర్ హేమలత తెలిపారు. ఈ మేరకు బుధవారం బోయిగూడలోని మసీద్ ఏ ఖూబా వద్ద నూతన లైట్లను స్తంభాలకు అమర్చారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు అన్ని మసీదుల పరిసరాల్లో అదనంగా లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, ఎంఏ రజాక్, సల్మాన్ షేక్ పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ టౌన్ ప్లానింగ్ ఏసీపీగా ప్రసీద

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 26: యూసుఫ్‌గూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీగా ఎన్. ప్రసీద నియామకమయ్యారు. ఇటీవల ఇక్కడ ఏసీ పీగావిధులు నిర్వర్తించిన కృష్ణవేణి నల్గొండ జిల్లా పురపాలికకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానం లో ఖైరతాబాద్ డీటీసీ ప్లానింగ్ శాఖ నుంచి ప్రసీద బదిలీపై జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్‌కు వచ్చారు. బల్దియాలో కీలకమైన టౌన్ ప్లానింగ్ విభాగానికి గత కొంతకాలంగా ఏసీపీ లేకపోవడంతో సంబంధిత పనులు నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్‌లో యూసుఫ్‌గూడ, రహమత్ నగర్ డివిజన్ లలో జంక్షన్ అభివృద్ధి కోసం రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సి వుంది. దీంతో పాటు అక్రమ నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ఈ విభాగం ఒకే ఒక సెక్షన్ ఆఫీసర్‌తో కొనసాగుతుండడంతో ఆయా పనులు అడుగు ముందుకు పడని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రణాళిక విభాగానికి ఏసీపీ నియామకంతో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కానున్నాయి.

తార్నాక జంక్షన్ పనుల పరిశీలన

ఉస్మానియా యూనివర్సిటీ: వారం రోజుల్లో తిరిగి ప్రారంభం కానున్న తార్నాక జంక్షన్ పనులను హైదరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ బుధవారం పరిశీలించారు. ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉండటంతో ఆయన వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులను త్వరగా చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన.. ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు, ట్రాఫిక్ విభాగం ఇంజనీరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ భరత్ కుమార్, తదితరులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కమిషనర్ మాట్లాడుతూ ..నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు అనేక చర్యలు తీసుకోబోతున్నట్లు చెప్పారు.

యువతి అదృశ్యం

మొహంత (ఫైల్)

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 26:యువతి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ పీఎస్ ఎస్సై సైదు లు కథనం ప్రకారం వివేకానందపురంలో నివాసం ఉంటున్న జుమ్మి మొహంతా ప్రదీప్ కుమార్ భార్యాభర్తలు వీరికి కూతురు సాగోరిక మొహంత (22)నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లో తల్లిదండ్రులు రోజు గొడవ పడేవారు. దీంతో కూతురు సాగోరిక మొహంత మనస్తాపానికి గురై మంగళవారం ఉదయం ఇంటినుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చందానగర్‌లో మహిళ ..

కొండాపూర్, ఫిబ్రవరి 26 : ఓల్డేజ్ హోం నుంచి బయటికెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన చందానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్, దోమ మండలం కొత్తపల్లి కి చెందిన మున్నూరు నరసింహులు తన తల్లి సుజాత (65)ను చందానగర్‌లోని అమ్మా నాన్న ఓల్డేజ్ హోంలో ఉంచారు. ఆమె మంగళవారం తన కొడుకు ఇంటికి వెళ్తున్నానంటూ బయటకు వెళ్లింది. ని ర్వాహకులు నరసింహులుకు ఫోన్ చేసి విషయం చెప్పారు. సుజాత ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆర్యసమాజ్‌లో రుద్రయాగం

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావి ఆర్యసమాజ్‌లో మహాశివరాత్రిని పురస్కరించుకొని బుధవారం రుద్రయాగం నిర్వహించారు. ఈ యాగంలో 108 మంది దంపతులు పాల్గొన్నారు. ఇందులో ఆర్య ప్రతినిధి సభ ప్రధాన కార్యదర్శి హరికిషన్‌రెడ్డి, ఆర్య సమాజ్ అధ్యక్షుడు రవీందర్, సైకాలజిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోతుకూరి రామచందర్, జయరాజ్ ఆర్య, బసంత్ రాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

టీటీడీ ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి సుప్రభాత సేవ, విశేష పూజల అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి శ్రీవారిని పెద్ద శేషవాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. – బంజారాహిల్స్,ఫిబ్రవరి 26

ఇక నుంచి ప్రతి శనివారం ఆస్తిపన్ను పరిష్కార వేదికలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 26: మార్చి 1 నుంచి ప్రతి శనివారం ఆస్తిపన్ను పరిష్కార వేదికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఆస్తిపన్ను చెల్లింపులకు 1 నెల మాత్రమే గడువు వుండడంతో ఫిబ్రవరి 22 నుంచి ప్రతి శనివారం ఆస్తిపన్ను పరిష్కార వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా మార్చి 1, 8, 15, 22, 29 తేదీలలో యూసుఫ్‌గూడలోని 19 వ సర్కిల్ కార్యాలయంలో పరిష్కార వేదికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వివాదాలలో వున్న ఆస్తిపన్ను వ్యవహారాలను సత్వరమే పరిష్కరించేందుకు ఈ వేదికలు ఉపయోగ పడనున్నాయి. మార్చి 31తో ఆస్తి పన్ను చెల్లింపులకు గడువు ముగియనుండగా.. అధికారులు 100 శాతం లక్ష్యాన్ని చేరేందుకు కృషి చేస్తున్నారు. ఆస్తిపన్ను పరిష్కార వేదికలు సద్వినియోగం చేసుకోవాలని డీసీ జాకియా సుల్తానా కోరారు.

ఎట్టకేలకు అంబర్‌పేట నుంచి గోల్నాక వరకు నిర్మించిన ఫ్లై ఓవర్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో బుధవారం ఈ ఫ్లైఓవర్ పై వాహనాలు వెళ్లడం ప్రారంభించాయి. బీఆర్ఎస్ హయాంలో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను గుర్తించి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లై ఓవర్ పనులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే..

శిల్పారామంలో శివరాత్రి ఉత్సవాలు

కొండాపూర్ : మాదాపూర్ లోని శిల్పారామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సిద్ధనాట్య కళా సమితి ఆధ్వర్యం లో " నాట్య అంజలి " ఉత్సవాన్ని నిర్వహించారు. సుందరి రవి చంద్ర, డాక్టర్ పేరిణి కుమార్, హైమావతి, జయ కవి, శిరీష, బాలాజీ, శ్రీవల్లి రావు, నివేదిత, శృతికిరణ్ శిష్య బృందాలు లింగాష్టకం, శివస్తుతి, భో శంభో, రవాణా కృత శివ తాండవం, శంకర గిరిజ పతి, గంగాధర వర, అంగీకారం భువనం, పంచమూర్తి కౌతం, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శిం చారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషు బాబు, నాట్య మయూరి డాక్టర్ సత్య ప్రియాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి గురువులు, కళాకారులను అభినందించారు.

నృత్యప్రదర్శనలు..

ఉప్పల్ , ఫిబ్రవరి 26:ఉప్పల్ శిల్పారామంలో శివరాత్రి పండు గ సందర్భంగా పార్కి స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్, భరతనా ట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేశ్ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనై, తుల సీదాస్ భజన, వర్ణం, సరస్వతి , శివకైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవనలు ప్రదర్శించి మెప్పించారు.

ట్రాక్టర్ల పట్టివేత..

మేడ్చల్, ఫిబ్రవరి 26: కలప తరలిస్తున్న ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్-మజీద్‌పూర్ దారిలో అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీవాణి మంగళవారం రాత్రి పూడూరు చౌరస్తా సమీపంలో పట్టుకొని, కండ్లకోయ లో ఉన్న ఆక్సిజన్ పార్కుకు తరలించారు. ఈ విషయమైన డిప్యూటీ రేంజ్ అధికారిని వివరణ కోరగా అనుమతుల్లేకుండా తరలిస్తున్న ట్టు భావించి, పట్టుకున్నామని తెలిపారు. అయితే వారిని వద్ద అనుమతులు ఉన్నాయా అని అడుగగా ఉన్నాయని చెప్పారని, అనుమతులు చూపించడంతో వదిలిపెట్టినట్టు ఆమె వివరించారు.